
APTEL 2009/31957

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త తెలుగు దినపత్రిక
neelagirivartha@gmail.com



దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

2 లో..



తెలంగాణ ప్రజలకు గుడ్‌న్యూస్

2 లో..

ఏపీ & తెలంగాణ | ఎడిటర్ : గుంటోజు విష్ణుమూర్తి | మంగళవారం | 27 - 05- 2025 | సంపుటి : 15 | సంచిక : 292 | పేజీలు : 12 | వెల : 5/- | అసోసియేట్ ఎడిటర్ : చెన్నూరి అన్వేషి

## సరస్వతీ.. భగవతీ..

- కాళేశ్వరంలో ముగిసిన పుష్కరాలు
- చివరిరోజు భారీగా తరలొచ్చిన భక్తులు
- త్రివేణి సంగమ స్నానాలతో పులకరింత
- పితృదేవతలకు శ్రద్ధతో తర్పణ పూజలు
- ముక్తీశ్వర స్వామి దర్శనంతో ప్రశాంతత



2 లో..

## సీఎం ఇలాఖాలో తాగునీటికి గోస!

- పాత కొడంగల్‌లో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పొలాల్లో బోరు బావుల వద్దకు పరుగులు
- నాలుగు రోజులుగా స్థానికుల అవస్థలు
- అధికారులు స్పందిస్తారని ప్రజల ఎదురుచూపులు
- తాగునీటి సమస్యను పరిష్కరించాలని వేడుకోలు

కొడంగల్ పట్టణానికి కూత వేటు దూరంలో ఉన్న పటికీ తమకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు.



2 లో..

## కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్నారు కెసిఆర్!



- 20 వేల మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి లక్ష్యం
- మిగులు ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు
- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

**హైదరాబాద్- నీలగిరివార్త :**
కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు కాంగ్రెస్ వస్తే కరెంటు ఉండదని అన్నారని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క గుర్తు చేశారు. విద్యుత్ ఉత్పత్తి చేసే ప్లాంట్లు పెట్టకుండా ఎలా ఇస్తున్నారు.. ఉన్నవన్నీ కాంగ్రెస్ పార్టీ హయంలోనివే అని చెప్పాను.. నాగర్ కర్నూల్ జిల్లా పోల్కంపల్లి, బొమ్మంపల్లి, పదర సబ్ స్టేషన్లను ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. అధికారంలో ఉన్న పదేళ్లలో గిరిజనుల గురించి కేసీఆర్ ఆలోచించారా? అని ప్రశ్నించారు. భద్రాద్రి, యాదాద్రి నుంచి కరెంటు ఉత్పత్తి కాలేదని చెప్తే కేసీఆర్ నుంచి సమాధానం లేదు.. మిగులు విద్యుత్ ఉత్పత్తి ఉండేలా ప్రణాళికలు తయారు చేసుకొని ముందుకు సాగుతున్నాం.. 17,162 మెగావాట్ల విద్యుత్ డిమాండ్ వచ్చినా కోతలు లేకుండా ఇస్తున్నామంటే అది కాంగ్రెస్ పాలన.. 2050 నాటికి గాలి, సోలార్, నీటి ద్వారా విద్యుత్ ఉత్పత్తిని 20 వేల మెగావాట్ల లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాం అని భట్టి అన్నారు. 29 లక్షల పంపు సెట్లకు ఇచ్చే కరెంట్ కు రూ.12,500 కోట్లు రైతుల పక్షాన కడుతున్నాం.. మహిళల అభివృద్దే, రాష్ట్ర అభివృద్ధి అని ముందుకు సాగుతున్నాం.. మహిళలకు లక్ష కోట్ల

మిగతా 2వ పేజీలో..

## కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయమే

- ఇదే విషయాన్ని ప్రజల్లోకి తీసుకువెళతాం
- మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి
- ఢిల్లీలో ఓబీసీ ప్రతినిధులతో జరిగిన భేటీలో ప్రసంగం



2 లో..

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని



- మనకు హాని కలిగించే చర్యలతోనే సరి
- భారత విభజన తరవాత పాక్ సాధించింది ఇదే
- పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధిపై భారత్ దృష్టి
- గుజరాత్ పర్యటనలో పాక్‌పై ప్రధాని విమర్శలు

**గాంధీనగర్ :**
భారత్‌ను ద్వేషించడం, మనకు హానికలిగించే మార్గాల గురించి ఆలోచించడ మే పాకిస్తాన్ ముందున్న లక్ష్యమని ప్రధాని మోడీ మండిపడ్డారు. గుజరాత్ పర్యటనలో పాకిస్థాన్‌పై ప్రధాని నరేంద్ర మోదీ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఆ దేశం ఏకైక లక్ష్యం అదేనని అన్నారు. భారత్ మాత్రం దేశంలోని పేదరికాన్ని నిర్మూలించి ఆర్థికాభివృద్ధి సాధించే లక్ష్యంతో ముందుకెళ్తోందన్నారు. సోమవారం గుజరాత్‌లోని దాహోద్‌లో రూ.24వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో ఆయన ప్రసంగించారు. ఇటీవల భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ప్రశంసించిన ప్రధాని, మన సోదరీమణుల సిందూరాన్ని తుడిచిపెట్టే దుస్సాహసానికి ఒడిగట్టిన వారి ముగింపు దగ్గరపడినట్లేనని తెలిసేలా చేశామన్నారు. దేశ విభజన తర్వాత ఏర్పాటైన పాకిస్థాన్ భారత్ పట్ల ద్వేషంతో బతుకుతోందని.. మనకు హాని చేయాలనుకుంటోందని మండిపడ్డారు. కానీ, భారత్ మాత్రం పేదరిక నిర్మూలన, ఆర్థికాభివృద్ధి సాధించడం, అభివృద్ధి చెందిన దేశంగా ఎదగడమే లక్ష్యంగా నిర్దేశించుకొని ముందుకెళ్తోందని చెప్పారు. 2014లో ఇదే రోజు తొలిసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టానని నరేంద్రమోదీ గుర్తుచేసుకున్నారు. తొలుత గుజరాత్ ప్రజలు తనను ఆశీర్వదించారని, తర్వాత కోట్లాది మంది భారతీయులు ఆశీస్సులు అందించారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో భాజపా నేతలు ఆయన్ను ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో దాహోద్‌లో వేల కోట్లు- రూపాయల అభివృద్ధి ప్రాజెక్టులను ప్రధాని మోదీ ప్రారంభించారు. వెరావల్-అహ్మదాబాద్ మధ్య



మిగతా 2వ పేజీలో..



## సిరిసిల్లలో సీఎం ఫొటో రగడ!

- కేటీఆర్ క్యాంప్ ఆఫీసులోకి చొరబడేందుకు కాంగ్రెస్ నాయకుల యత్నం
- బీఆర్ఎస్ నేతలు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ
- అడ్డుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీ ప్రయోగం
- బీఆర్ఎస్ నేతలు పలువురికి గాయాలు..ఆస్పత్రికి తరలింపు

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు చెందిన సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం సోమవారం ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ క్యాంపు కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టేందుకు

మిగతా 2వ పేజీలో..



## అమెరికాలో ప్రభాకర్‌రావుకు చుక్కెదురు

**హైదరాబాద్ - నీలగిరివార్త :**
తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణా మం చోటు-చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావుకు అమెరికాలో చుక్కెదురైంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక సూత్రధారైన ప్రభాకర్ రావు అమెరికాలో ఉంటున్న సంగతి తెలిసిందే. దీంతో అతన్ని ఇండియా కు రప్పించేందుకు తెలంగాణ పోలీసులు ప్రయత్నిస్తున్నారు. ఇందులో భాగంగా కేంద్ర సహకారం తీసుకున్న రాష్ట్ర పోలీసులు.. ప్రభాకర్ రావును రప్పించేందుకు ఇప్పటికే రెడ్ కార్నర్ నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో ప్రభాకర్ రావు అమెరికా కోర్టును ఆశ్రయించాడు. రాజకీయ కక్షలో భాగంగా తనపై కేసులు పెట్టారని.. కాబట్టి, తనను రాజకీయ శరణార్థిగా గుర్తించాలని వేసిన పిటిషన్‌ను కోర్టు తోసిపుచ్చింది. ఇప్పటికే జూన్ 20లోగా కోర్టులో హాజరు కావాలంటూ ప్రభాకర్ రావుకు నోటీసులు జారీ చేసింది.



## పాక్‌కు గూఢర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

ఉద్యోగి మోతీరామ్‌ను అరెస్ట్ చేసిన ఎన్ఐఎ

**న్యూఢిల్లీ :**
పాకిస్థాన్‌కి గూఢచర్యం చేస్తున్న యూట్యూబర్ జ్యోతి మల్హోత్రా అరెస్ట్ తర్వాత కేంద్రం అప్రమత్తమైంది. దేశవ్యాప్తంగా పాకిస్థాన్ కోసం పని చేస్తున్న వ్యక్తులను జల్లెడ వేసి పట్టుకొనే పనిలో అధికారులు నిమగ్నమయ్యారు. ఇప్పటికే పలువురు అనుమానితుల్ని అరెస్ట్ చేశారు. తాజాగా సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సిఆర్‌పిఎఫ్) ఉద్యోగి మోతీరామ్ జాట్‌ను జాతీయ దర్యాప్తు సంస్థ ఎన్ఐఎ అధికారులు అరెస్ట్ చేశారు. పాక్ ఇంటెలిజెన్స్ అధికారులకు మోతీరామ్ సున్నిత సమాచారం అందిస్తున్నట్లు గుర్తించారు. 2023 నుంచి పాక్ ఇంటెలిజెన్స్ అధికారులతో సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి మోతీరామ్ టచ్‌లో ఉన్నట్లు బయటపడింది. అనంతరం అతడిని

మిగతా 2వ పేజీలో..

## అందాల పోటీలకు 200 కోట్లు

- రైతన్నలకు మాత్రం మొండిచేయి
- కాంగ్రెస్ ప్రభుత్వంపై హరీష్‌రావు విమర్శలు



**సిద్దిపేట- నీలగిరివార్త :**
అందాల పోటీలకు రూ.200 కోట్లను ఖర్చు చేసిన ప్రభుత్వం.. రైతుల సమస్యలను మాత్రం పట్టించుకోవడం లేదని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. లక్ష కోట్లకు టెండర్లు పిలిచి పనులు చేస్తున్నారు కానీ.. పేదలు, రైతులు అడిగితే రూపాయి లేదంటున్నారని ఫైర్ అయ్యారు. రేవంత్ రెడ్డి ఎవరి కడుపు నింపేందుకు అందాల పోటీలు పెడుతున్నారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ హయాంలో ప్రతీ గ్రామంలో చెరువులకు నీళ్ళు ఇచ్చి ముదిరాజ్‌లకు ఉపాధి కల్పించామని గుర్తుచేశారు. చేపల పెంపకాన్ని భారీగా పెంచామన్నారు. సమైక్య రాష్ట్రంలో ఇక్కడి ప్రాజెక్లను పట్టించుకోలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సగం జిల్లాలో చెరువుల్లో, కుంటల్లో చేపలు పోయలేదన్నారు. ఇప్పటి వరకు కాంగ్రెస్ ప్రభుత్వం చేపల పెంపకం కోసం టెండర్లు పిలవడం

మిగతా 2వ పేజీలో..

## 2నుంచి స్లాట్ బుకింగ్

- వీలైనంత త్వరగా ఆధార్ -ఈ సంతకం అమలు
- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి



**హైదరాబాద్- నీలగిరివార్త :**
అవినీతిరహితంగా,పారదర్శకంగా, సమయాన్ని ఆదా చేయాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే నెల 2వ తేదీ నుంచి స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువస్తున్న నేపథ్యంలో ఆధార్ -ఈ సంతకం కూడా వీలైనంత త్వరగా అమలులోకి తీసుకువరావాలని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. ఈ ఆధార్-ఈ సంతకం వల్ల 10 నుంచి 15 నిముషాలలోనే రిజిస్ట్రేషన్ పక్రియ పూర్తవుతుందని అన్నారు. సోమవారం సచివాలయంలోని తన కార్యాలయంలో స్టాంప్స్,రిజిస్ట్రేషన్ ఐజీ జ్యోతి బుద్ధప్రకాష్‌తో కలిసి స్లాట్ బుకింగ్ విధానం, పని భారం అధికంగా ఉన్న సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో అదనపు రిజిస్ట్రార్‌ల పోస్టింగ్, పదోన్నతి పొందిన ఉద్యోగులకు పోస్టింగ్‌లపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రిగారు మాట్లాడుతూ స్లాట్ బుకింగ్‌తోపాటు రిజిస్ట్రేషన్ పక్రియను మరింత వేగవంతం చేయడంలో భాగంగా ఆధార్-ఈ సంతకం ప్రవేశపెడుతున్నామని ముందుగా నిజామాబాద్ జిల్లా ఆర్మూర్, ఖమ్మం జిల్లా కూసుమంచి సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో తక్షణమే అమల్లోకి తీసుకువస్తున్నామని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా స్లాట్ బుకింగ్ తీసుకువస్తున్న నేపథ్యంలో ఎలాంటి సాంకేతిక

మిగతా 2వ పేజీలో..

## ముంబైలో జడివానతో అతలాకుతలం

**ముంబై :**
ఆర్థిక రాజధాని ముంబయి మహానగరంలో వర్షాలు దంచికొడుతున్నాయి. గత 75 సంవత్సరాల్లో ఎన్నడూలేని విధంగా నైరుతి రుతుపవనాలు ముందస్తుగా ప్రవేశించాయి. ఈ క్రమంలో భారీ వర్షం కురిసింది. ఫలితంగా 107 సంవత్సరాల రికార్డు బద్దలయ్యింది. మే మాసంలో 107 సంవత్సరాల తర్వాత ఈ స్థాయిలో భారీ వర్షం కురిసింది. ముంబయికి నైరుతి రుతుపవనాలు చేరాయని వాతావరణశాఖ తెలిపింది. సాధారణంగా జూన్ 11 వరకు వస్తుండగా ఈ సారి మాత్రం 16 రోజుల ముందుగానే వచ్చాయని తెలిపింది. భారత వాతావరణ శాఖ శాస్త్రవేత్త సుష్మా నాయర్ మాట్లాడుతూ.. గతంలో నైరుతి రుతుపవనాలు తొలిసారిగా 1956 మే 29న ముంబయికి ముందస్తుగా చేరాయని.. ఆ తర్వాత 1962, 1971లో అదే రోజుల్లో వచ్చినట్లు-గా పేర్కొంది.రుతుపవనాల ఆగమనంతో ఉదయం

మిగతా 2వ పేజీలో..



## చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

**హైదరాబాద్- నీలగిరివార్త :**
హైదరాబాద్ కు చిహ్నంగా నిలిచే చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్ లు ముగ్ధులయ్యారు. కేంద్ర విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో 5 రోజుల పర్యటనలో భాగంగా ఆఫ్రికా ఖండంలో మధ్య, పచ్చిమ ఆఫ్రికన్ దేశాల కంటెంట్ క్రియేటర్లు ఆదివారం హైదరాబాద్ కు వచ్చారు.పర్యటనలో భాగంగా సోమవారం హైదరాబాద్ లోని చార్మినార్, సాలార్ జంగ్ మ్యూజియం, గోల్కొండ కోటలను సందర్శించారు. ప్రొఫెసర్ సాయి గైడ్‌గా వ్యవహరించారు. చార్మినార్‌లోకి వెళ్లి గంటకు పైగా ఉన్నారు. మొదటి అంతస్తు నుండి చార్మినార్, నగర అందాలను వీక్షించడంతోపాటు నిర్మాణ నేపథ్యం

మిగతా 2వ పేజీలో..





# సీఎం ఇలాఖాలో తాగునీటికి గోస!

- పాత కొడంగల్‌లో ఇబ్బంది పడుతున్న ప్రజలు
- పొలాల్లో బోరు బావుల వద్దకు పరుగులు
- నాలుగు రోజులుగా స్థానికుల అవస్థలు

**ప్రత్యేక ప్రతినిధి - నీలగిరివార్త :**

సీఎం రేవంత్ రెడ్డి నియోజకవర్గమైన కొడంగల్‌లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. కొడంగల్ మున్సిపల్ సమీపంలోని పాత కొడంగల్‌లో నాలుగు రోజులుగా తాగునీరు రాకపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ తమకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. సీఎం రేవంత్ రెడ్డి నియోజక వర్గమైన కొడంగల్‌లో ప్రజలు తాగునీటి కోసం ఇబ్బంది పడుతున్నారు. కొడంగల్ మున్సిపల్ సమీపంలోని పాత కొడంగల్‌లో నాలుగు రోజులుగా తాగునీరు రాకపోవడంతో గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొడంగల్ పట్టణానికి కూతవేటు దూరంలో ఉన్నప్పటికీ తమకు ఇబ్బందులు తప్పడం లేదని వాపోతున్నారు. నాలుగు రోజులుగా నీళ్లు రాకపోవడంతో పొలాల్లోకి వెళ్లి బోరుబావుల వద్ద నుంచి నీటిని తెచ్చుకోవాల్సి వస్తుందని చెప్పారు.

# కులగణన ముమ్మాటికీ రాహుల్ విజయమే

మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి



**న్యూఢిల్లీ :** కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఒత్తిడి వల్లే కేంద్ర ప్రభుత్వం కులగణన చేపట్టాలని నిర్ణయం తీసుకుందని విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లేలా దానికి కాంగ్రెస్ పార్టీ నిర్ణయించింది. సోమవారం ఢిల్లీలోని ఇందిరా భవన్‌లో ఇంటర్నేషనల్ సెంటర్‌లో ఓబీసీ ప్రతినిధులతో కీలక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాహుల్‌గాంధీ వల్ల నే కులగణన సాకారం కాబోతుంది.. రాహుల్ గాంధీకి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలుపుతూ, తదుపరి కార్యాచరణ ఖరారు చేసుకోవాలనే ఉద్దేశంతోనే కాంగ్రెస్ పార్టీ ఓబీసీ నేతలు, ప్రజా ప్రతినిధులు సమావేశమయ్యాం అని ఆయన పేర్కొన్నారు. రాహుల్ గాంధీ డిమాండ్, ఒత్తిడి వల్లనే కేంద్ర ప్రభుత్వం కూడా దేశ వ్యాప్తంగా కుల గణనకు నిర్ణయం తీసుకుంది.. అయితే, దేశ వ్యాప్తంగా కుల గణన చేసేందుకు కేంద్ర బడ్జెట్ లో రూ. 500 కోట్లు మోదీ ప్రభుత్వం కేటాయించిందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. కానీ, దేశంలో కుల గణన చేసేందుకు సుమారు 8 వేల కోట్ల రూపాయలు అవసరమని అంచనా ఉందని పొన్నం తెలిపారు. పైగా, కుల గణన పూర్తికి నిర్దిష్ట కాలపరిమితి కూడా కేంద్ర ప్రభుత్వం నిర్ధారించలేదు.. అందుకనే, కేంద్ర ప్రభుత్వంపై మరింత ఒత్తిడి తేవాలన్నదే కాంగ్రెస్ పార్టీకి చెందిన ఓబీసీ నేతల అభిప్రాయం తీసుకున్నామని చెప్పుకొచ్చారు. అన్ని అంశాలపై చర్చించి, తదుపరి కార్యాచరణపై ఈ సమావేశంలో నిర్ణయం తీసుకుంటాం అన్నారు. లక్షల సంఖ్యలో పెద్ద ఓబీసీ ర్యాలీ నిర్వహించాలని నిర్ణయం తీసుకుంటామని పొన్నం వెల్లడించారు.

# దేశంలో పెరుగుతున్న కరోనా కేసులు

కేరళలో 400 దాటిని కేసుల సంఖ్య

**న్యూఢిల్లీ :** దేశంలో మరోసారి కరోనా వైరస్ కలకలం సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో కొత్త కేసులు నమోదవుతున్నాయి. దీంతో సర్వత్రా ఆందోళన నెలకొంది. అన్ని రాష్ట్రాలు కరోనా పట్ల జాగ్రత్తలు తీసుకుంటున్నాయి. ఢిల్లీలో ప్రస్తుతం 104 మంది వైరస్‌తో బాధపడుతున్నారు. ఒక వారంలోనే 99 మంది వైరస్ బారినపడటంఆందోళన కలిగిస్తోంది. కేరళలో కేసుల సంఖ్య 400 దాటింది. దేశవ్యాప్తంగా క్రియాశీల కేసుల సంఖ్య 1009గా ఉండగా.. వారం వ్యవధిలో 750 మందికి కొత్తగా సోకిందని సోమవారం ఆరోగ్య మంత్రిత్వ శాఖ వెల్లడించింది. కేసులపరంగా కేరళ మొదటి స్థానంలో ఉండగా.. తర్వాత మహారాష్ట్ర, ఢిల్లీ, గుజరాత్, కర్ణాటక, ఉత్తర్‌ప్రదేశ్, పశ్చిమబెంగాల్‌లో వైరస్ తీవ్రత కనిపిస్తోంది. తాజాగా బిహార్‌లో తొలి కేసు నమోదైంది. కేసులు నమోదవుతున్నప్పటికీ తీవ్రత తక్కువేనని ఇటీవల కేంద్ర ఆరోగ్యశాఖ పేర్కొంది. అయినా అప్రమత్తంగా ఉంటూ పరిస్థితులను పర్యవేక్షిస్తున్నామని తెలిపిన సంగతి తెలిసిందే. ఇటీవల ఆసియా దేశాలు మరీ ముఖ్యంగా హాంకాంగ్, సింగపూర్, థాయ్‌లాండ్‌తోపాటు చైనాలోనూ కొవిడ్-19 వ్యాప్తి విపరీతంగా ఉంది. వారానికి వేల సంఖ్యలో కేసులు వెలుగు చూస్తున్నాయి. వైరస్ వ్యాప్తికి జేఎన్.1 వేరియంట్, దాని ఉపరకాలే కారణంగా అధికారులు చెబుతున్నారు. జేఎన్.1 ఉపరకాలైన ఎల్‌ఎఫ్.7, ఎన్‌బీ.1.8 వేరియంట్ల వ్యాప్తి అధికంగా ఉందని ఇటీవల సింగపూర్ ఆరోగ్యశాఖ తెలిపింది. జ్వరం, ముక్కు కారడం, గొంతునొప్పి, తలనొప్పి, నీరసం వంటి స్వల్ప లక్షణాలు కనిపిస్తున్నాయని, బాధితులు నాలుగు రోజుల్లో కోలుకుంటు-న్నారని వైద్య నిపుణులు వెల్లడించారు. అవే ఉపరకాలను భారత్‌లో గుర్తించినట్లు ఇటీవల ఇండియన్ సార్స్-కోవ్-2 జీనోమిక్స్ కన్సార్టియంగత వారం వెల్లడించిన సంగతి తెలిసిందే.

# చార్మినార్ అందాలకు ఆఫ్రికన్ డెలిగేట్స్ ఫిదా

మొదటి పేజీ తరువాయి

తదితర అంశాలను తెలుసుకొని ఆశ్చర్యం వ్యక్తం చేశారు. తమ కెమెరాల్లో చార్మినార్ అందాలను నిక్షిప్తం చేశారు. అనంతరం సాలార్ జంగ్ మ్యూజియం ను సందర్శించారు. సాలార్జంగ్ తరాలకు చెందిన వస్తువులు, సేకరణలైన ఫర్నిచర్, శిల్పాలు, చిత్రలేఖనాలు, లిఖితప్రతులు, పింగాణి వస్తువులు, వస్త్రాలు, గడియారాలు, ఏనుగు దంతాల కళాకృతులు లోహపు వస్తువులతోపాటు-మ్యూజియంలో భారతీయ కళలు, యూరోపియన్ పెయింటింగ్స్, మిడిల్ ఈస్టర్న్ పురాతన వస్తువులు, ఓరియంటల్ కళాఖండాలు వంటి వస్తువులను ఆసక్తిగా తిలకించారు. మనిషి బొమ్మ వచ్చి గంటలు మోగించే మ్యూజికల్ క్లాక్ ను స్వయంగా వీక్షించి అబ్బురపడ్డారు. చివరగా చారిత్రాత్మక గోల్కొండ కోట ను సందర్శించారు. చిరుజల్లులు కురుస్తున్న గంటన్నరకు పైగా గోల్కొండ కోట అందాలను వీక్షించారు. ఆఫ్రికన్ కంటెంట్ క్రియేటర్ ల హైదరాబాద్ పర్యటన కార్యక్రమాలను రాష్ట్ర సమాచార, పౌర సంబంధాల శాఖ సమన్వయం చేస్తుంది. యోవానీ నాయుడు అనే యువతి కంటెంట్ క్రియేటర్ గా దక్షిణాఫ్రికా దేశానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. భారతదేశ పర్యటన లో భాగంగా హైదరాబాద్ వచ్చారు. పేరులోనే కాదు... ముఖ కవళికల్లో అచ్చు తెలుగుదనం, భారతీయత ఉట్టిపడుతుంది. యువతి తండ్రి తెలుగు వ్యక్తి కాగా తల్లి తమిళనాడు. వారి పూర్వీకులు శతాబ్దాల క్రితం దక్షిణాఫ్రికా వలస వెళ్లారు. తాను ఆరో తరానికి ప్రాతినిధ్యం వహిస్తుంది. తెలుగు, తమిళనాడు భాషలు రాకున్నా సంస్కృతి , సంప్రదాలయకు దూరం కాలేదు. కట్టు బొట్టు, సంప్రదాయ దుస్తుల్లో ఉంటూ స్థానిక భారతీయ రాలు లాగే కనిపిస్తుంది. వెస్ట్రన్ ట్రెడిషన్ సంగీతాన్ని మేళవిస్తూ మ్యూజిక్, కల్చర్, లాంగ్వేజ్ ను ప్రమోటింగ్ చేస్తుంది. భౌతికంగా భారత్ కు దూరమైన మానసికంగా ఎప్పటికీ దగ్గరగానే ఉన్నామని చెబుతుంది. తల్లిదండ్రుల ప్రోత్సహం తో 5 సంవత్సరాల నుంచే తనకు సంగీతంపై మక్కువ కలిగిందన్నారు. శ్రేయా ఘోషల్, చిత్ర, అనిరుధ్, రహమాన్ లు తనకు ఇష్టమన్నారు. తెలుగు పాటలు చక్కగా పాడే యోవానీ నాయుడు ..టాలీవుడ్, కోలి వుడ్ లకు గ్రేట్ ఫ్యాన్ అంటూ దక్షిణాఫ్రికా కు ప్రాతినిధ్యం వహించడం గర్వంగా ఉందన్నారు.

# నిషేధం పేరుతో పైవాళ్ల దందా!

- హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు బేఖాతర్!
- అడిగినవారికి నిషేధిత భూములని బుకాయిస్తున్న అధికారులు?
- మనవాడైతే ఓకే!లేదంటే నోచెపుతూ ముప్పు తిప్పలు పెట్టాల్సిందే?
- జిల్లా కలెక్టర్ ప్రదర్శిస్తున్న తీరుపై బాధితుల ఆగ్రహం?
- బాలాపూర్ మండలంలోనూ ఇదే తంతు కొనసాగిస్తున్న అధికారులు?
- 460 ఎకరాల భూములపై కొన్నేళ్లుగా వివాదం?
- ఆ భూములు మావని వక్ఫ్ ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ ఉందన్న రైతులు
- హైకోర్టు, సుప్రీంకోర్టు ఆదేశాలు పట్టించుకొనే నాధుడే కరువు?
- కోర్టులు అంటే లెక్కలేదు,పైవాళ్ళంటే సుప్రీంకోర్టు కంటే సుప్రీమా?

**చెన్నూరి అన్వేషి- ప్రత్యేకప్రతినిధి, నీలగిరివార్త :**



భాగ్య నగరం హైదరాబాద్ ఆజూ బాజూలో ఉన్న నిషేధిత భూముల దందా జోరుగా సాగిపోతున్నది. హైకోర్టు, సుప్రీంకోర్టు నిషేధిత జాబితా నుంచి కొన్ని భూములను తొలగించాలని ఆదేశాలు ఇచ్చినా అమలు కావ దం లేదు. ఎందుకు అమలు చేయడం లేదని రంగారెడ్డి జిల్లా కలక్టర్‌ను ప్రశ్నిస్తే, పైవాళ్ళు చెప్పాలిఅని తప్పించుకుంటున్నారు అని బాధిత రైతులు,యజమానులు నెత్తీ నోరూ బాదుకొంటున్న నేపథ్యం. ఒక జిల్లా కలక్టర్ ప్రభుత్వ నిబంధనలకు లోబడి చట్ట ప్రకారం పనిచేసే బాధ్యత కల్గిన అధికారి. దరఖాస్తుదారుల విన్నపాలు న్యాయబద్దంగా ఉన్నట్లైతే వాటిని పరిష్కరించే ప్రధాన బాధ్యతలు. ఆయనవే!న్యాయ స్థానాల ఆదేశాలు ఉన్నట్లయితే పరిశీలించి అమలు చేయాల్సిందికూడా కలక్టర్‌దే నిషేధిత భూముల అంశంలో బాధితులకు న్యాయం చేయకుండా, ఆదేశాలు అమలు చేయకుండా పై వాళ్ల పక్షాన ఉండడం న్యాయ స్థానం తీర్పులను అపహాస్యం చేయడమే. హైకోర్టు సింగిల్ జడ్జి, డివిజన్ బెంచి, సుప్రీంకోర్టు నిషేధిత భూముల విషయంలో బాధిత రైతులు, యజమానులకు అనుకూలంగా తీర్పులిచ్చి, 3 నెలల్లో అమలు చేయాలని ఆదేశాలు ఇచ్చినా రంగారెడ్డి జిల్లా కలక్టర్ బేఖాతర్ చేస్తున్నారన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. జిల్లా కలక్టర్ పైవాళ్లు చెప్పినట్లు నడుచుకుంటున్నారా? చట్టానికి ప్రతినిధిగా పనిచేస్తున్నారా? అనేది నిషేధిత భూముల విషయంలో సుస్పష్టమవుతున్నదనే వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. హైదరాబాద్ చుట్టుపక్కల నిషేధిత భూముల దందా జోరుగా సాగిపోతున్నది. హైకోర్టు, సుప్రీంకోర్టు నిషేధిత జాబితా నుంచి కొన్ని భూములను తొలగించాలని ఆదేశాలు ఇచ్చినా అమలు కావడం లేదు. ఎందుకు అమలు చేయడం లేదని రంగారెడ్డి జిల్లా కలక్టర్‌ను ప్రశ్నిస్తే, పైవాళ్ళు చెప్పాలి అని తప్పించుకుంటున్నారని బాధిత రైతులు, యజమానులు వాపోతున్నారు. ఈ భూముల విషయంలో హైకోర్టు, సుప్రీంకోర్టు తీర్పులను పరిగణనలోకి తీసుకోకపోవడం,పై పెచ్చు పైవాళ్ళ పేరుచెప్పి బుకాయిస్తున్న తీరు చట్టాలకే మచ్చతెచ్చే విధంగా ఉందన్న విమర్శలు వెల్లువెత్తుతున్న నేపథ్యం. రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలంలో తమ భూములపై ఎలాంటి లావాదేవీలు నిర్వహించవద్దని ఒకరు గతంలో హైకోర్టు సింగిల్ జడ్జిను ఆశ్రయించగా, రిజిస్ట్రేషన్లు నిలిపివేసి నిషేధిత జాబితాలో పెట్టాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. హైకోర్టు జారీ చేసిన ఆదేశాలను రంగారెడ్డి జిల్లా కలక్టర్ అమలు చేస్తూ, సదరు భూములను రెవెన్యూరికార్డుల్లో నిషేధిత జాబితాలో పెట్టారు. ఈ ఆదేశాలను పునఃపరిశీలించాలని,తప్పుడు వివరాలు సమర్పించారని బాధితులు విన్నవించారు. దీన్ని పరిగణనలోకి తీసుకున్న జడ్జి, నిషేధిత జాబితాలో పెట్టాలని ఆదేశించారు. ఆ ప్రకారంగానే ఆదేశాలు ఇచ్చారు. అయితే దానికి సంబంధించిన పూర్తి డాక్యుమెంట్లు సమర్పించాలని ఆదేశించగా, వాటిని సమర్పించకపోవడంతో నిషేధిత జాబితా నుంచి తొలగించాలని రంగారెడ్డి జిల్లాకలక్టర్‌కు హైకోర్టు జడ్జి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులను అమలు చేయాలని బాధితులు జిల్లా కలక్టర్‌ను కోరగా, తొలుత పరిశీలిస్తామని చెప్పి పంపించారని అంటున్నారు. ఆ తరువాత వెళ్లి అడగ్గా, పై వాళ్లు చెప్పాలని, అప్పుడే అమలు చేస్తామని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హైకోర్టు ఉత్తర్వులకు ఏమాత్రం గౌరవం ఇవ్వకుండా బేఖాతర్ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**బాలాపూర్ మండలంలో కూడా ఇదే తంతు?**

రంగారెడ్డి జిల్లా బాలాపూర్ మండలంని ఓ గ్రామంలో 460 ఎకరాల భూమిపై కొన్నేళ్ళుగా వివాదం నడుస్తున్నది. ఈ భూములు తమవేనంటూ తెలంగాణ వక్ఫ్ బోర్డు వాదిస్తుండగా, తమకు ఓఆర్‌సీ (ఆక్యుపెన్సీ రైట్ సర్టిఫికెట్) ఉందని అనుభవదారులు అయిన రైతులు చెబుతున్నారు. రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గా వీ శేషాద్రి (ప్రస్తుతం ముఖ్య మంత్రి కార్యాలయంలో ముఖ్య కార్యదర్శి) పనిచేసిన సమయంలో అందుబాటులో ఉన్న రెవెన్యూ రికార్డులను పరిశీలించి, 460 ఎకరాలను వక్ఫ్ భూములుగా ప్రకటించారు. జిల్లా కలెక్టర్ నిర్ణయం మేరకు వక్ఫ్ బోర్డు,అనుభవదారుల్ని ఖాళీ చేయాల్సిందిగా నోటీసులు పంపించింది. ఈ నోటీసులను చూసిన భూ యజమానులు, న్యాయం కోసం హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.ఇవి వక్ఫ్ భూములు కావని, జిల్లా జాయింట్ కలక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను హైకోర్టు సింగిల్ జడ్జి కొట్టివేశారు. మూడు నెలల వ్యవధిలో తీర్పును అమలు చేసి తమ భూముల్లోకి వక్ఫ్ బోర్డు అధికారులు రాకుండా నిరోధించాలని అనుభవదారులు జాయింట్ కలక్టర్ కు వినతిపత్రంతో పాటు ఉత్తర్వు పత్రాలను జతపర్చారు. ఈ తీర్పును సవాల్ చేస్తూ వక్ఫ్ బోర్డు డివిజన్ బెంచ్ కు వెళ్లగా, బాధితులకు అనుకూలంగా తీర్పునిచ్చింది. మూడు నెలల వ్యవధిలో అమలు చేయాలని, ఈ భూములతో వక్ఫ్ కు ఎలాంటి సంబంధం లేదని స్పష్టం చేసింది. ఇవి ముమ్మాటికీ వక్ఫ్ భూములేనని మళ్ళీ సుప్రీంకోర్టులో హైకోర్టు తీర్పు ను సవాల్ చేసింది. ఇరుపక్షాల వాదనలు విన్న సుప్రీంకోర్టు, మూడు నెలల వ్యవధిలోరైతులకుభూముల్ని అప్పగించాలని చెబుతూ వక్ఫ్ బోర్డుకు వ్యతిరేకంగా తీర్పునిచ్చింది. ఈ భూములపై హైకోర్టు సింగిల్ జడ్జ్, డివిజన్ బెంచ్, సుప్రీంకోర్టు ఇలా మూడు కోర్టులు తీర్పులు ఇచ్చినా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ అమలు చేయకుండా తొక్కి పెట్టేశారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. సుప్రీంకోర్టు తీర్పును అమలుపర్చాలని జిల్లా కలక్టర్ చుట్టూ ప్రదక్షిణలు చేసినా పని జరగడం లేదని బాధితులు చెబుతున్నారు. వక్ఫ్ భూములని జిల్లా కలక్టర్ ఆదేశాలు ఇవ్వగానే వెంటనే అమలు చేశారని, రెవెన్యూ రికార్డుల్లో నిషేధిత భూముల జాబితాలో పెట్టారని, సుప్రీంకోర్టు వక్ఫ్ భూములు కాదని తీర్పు ఇచ్చినా తమకు భూములు అప్పగించం లేదని బాధితులు వాపోతున్నారు. సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చినా అమలు చేయరా అని జిల్లా కలక్టర్ ను అడిగితే, పై వాళ్లు అంటూ తప్పించుకుంటున్నారని చెబుతున్నారు.

**కోర్టులు అంటే లెక్కలేదు?**

నిషేధిత భూములు, వక్ఫ్ భూములపై హైకోర్టు సింగిల్ జడ్జ్, డివిజన్ బెంచ్, సుప్రీంకోర్టు స్పష్టమైన తీర్పులు ఇచ్చినా రంగారెడ్డి జిల్లా కలక్టర్ పెడచెవిన పెడుతున్నారని సమాచారం. తీర్పు అమలు చేయాలని జిల్లా కలక్టర్ కార్యాలయం చుట్టూ బాధితులు తిరుగుతున్నా వారి మొర ఆలకించడం లేదు. కోర్టు ఆదేశాలు తమకు ముఖ్యం కాదని, పైవాళ్ళే తమకు సుప్రీం అనే విధంగా వ్యవహరిస్తున్నారంటూ జిల్లా కలక్టర్‌పై బాధిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చట్టం ప్రకారం, రాజ్యాంగానికి లోబడి పనిచేయ వల్సిన ఉన్నధికారులు ఈ విధంగా ప్రవర్తించడం సిగ్గుచేటని విమర్శిస్తూ ఆ పై వాళ్లెవరన్న? అంశం తేలితే తప్ప ఈ సమస్యలకు పరిష్కారం లభించదని రాజకీయపరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

# తెలంగాణ ప్రజలకు గుడ్‌న్యూస్

- ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి జూన్ 2న ముహూర్తం ఫిక్స్!
- నేడు లబ్ధిదారుల అకౌంట్లలోకి జమ కానున్న డబ్బులు.
- ఇందుకోసం రూ.13 కోట్లు విడుదల చేయనున్నట్లు సమాచారం.

**ప్రత్యేకప్రతినిధి - నీలగిరివార్త :**



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ప్రచారం లో ఇచ్చిన ఆరు గ్యారంటీల్లో ఒక్కో పథకాన్ని అమలు చేస్తూ వస్తోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ తో పాటు తెల్ల రేషన్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి సన్న బియ్యం పంపిణీ, తదితర సంక్షేమ పథకాల తో రేవంత్ ప్రభుత్వం దూసుకెళ్తోంది. ఇక తెలంగాణలోని పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభించిన సంగతి తెలిసిందే! ఐతే ఇందిరమ్మ ఇళ్ల పంపిణీపై తాజాగా తెలంగాణ ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాల్లో ఇందిరమ్మ ఇళ్లు ఒకటి. తాజాగా ఈ పథకంపై రాష్ట్ర ప్రభుత్వం కీలక అప్డేట్ ఇచ్చింది.జూన్ 2న తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా వీలైనన్ని ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి అర్హులైన పేదలకు అందించాలని ఈ మేరకు కసరత్తులు చేస్తోంది. ఈ క్రమంలో లబ్ధిదారుల ఖాతాల్లో ఇవాళ నగదును జమ చేయనుంది. తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర కావస్తుండటంతో జూన్ 2న రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని పేదలకు ఇందిరమ్మ ఇళ్లు పంపిణీ చేపట్టాలని భావిస్తోంది. ఈ మేరకు కసరత్తులు చేస్తోంది. జూన్ 2 తేదీకి ఇంకా వారం రోజులే గడువు ఉన్న నేపథ్యంలో శ్లాబ్ లు, గోడలు నిర్మాణాలు వేగంగా పూర్తిచేసి ఇళ్లను పేదలకు పంపిణీ చేయాలని భావిస్తోంది. ఈ మేరకు ఇవాళ ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల అకౌంట్ లో నగదు జమ చేయనుంది ఇందుకోసం రూ.13 కోట్లు విడుదల చేయనున్నట్లు సమాచారం.

# కాంగ్రెస్ వస్తే కరెంట్ ఉండదన్నారు కెసిఆర్!

మొదటి పేజీ తరువాయి

రూపాయల వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి అన్నారు. ఇక, 22 వేల కోట్ల రూపాయలతో రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేశామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పదేళ్లలో గిరిజనుల గురించి ఏనాడైనా ఆలోచించారా? అని ప్రశ్నించారు. సాగు చేసుకుంటుంటే ఆడవాళ్ళు అని చూడకుండా చెట్టుకు కట్టేసి కొట్టారు. మా ప్రభుత్వంలో ఇందిరా సౌరగిరిజలవికాస పథకం అమలు చేస్తున్నాం. అడవీని రక్షిస్తూనే.. అడవి బిడ్డల ఆత్మగౌరంగా బతికేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం.. గత ప్రభుత్వ హయంలో పెండింగ్ లో ఉంచిన రూ. 8వేల కోట్ల బకాయిలు తీర్చాం.. దెయ్యాలకు నాయకత్వం వహించిన వాళ్ళు దేవుడెలా అవుతారని అడిగారు. ప్రజలను వేధించే దెయ్యాలను తరిమికొట్టే సమయం ఆసన్నమైంది.. ఈ రాష్ట్రంలో సంపద సృష్టిస్తాం, ప్రజలకు పంచేస్తామన్నారు. ప్రజల పక్షమే, మా పాలన లక్ష్యం.. పాలమూరు జిల్లాలో కట్టిన ప్రతి ప్రాజెక్ట్ కాంగ్రెస్ కట్టిందే.. పాలమూరుపై ప్రత్యేక దృష్టి పెడుతున్నాం.. ప్రాధాన్యతగా ప్రాజెక్ట్ లు పూర్తి చేస్తాం.. పాలమూరు- రంగారెడ్డి ప్రాజెక్టును నిత్యం పర్యవేక్షిస్తూ.. అవసరమైన చోట భూసేకరణకు నిధులు విడుదల చేస్తున్నామని భట్టి విక్రమార్క వెల్లడించారు. భూమి లేని నిరుపేదలకు ఏడాదికి రూ.12 వేలు ఇస్తున్నామని తెలంగాణ ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. రూ.12 వేల కోట్లతో ఇటీవల నల్లమల డిక్లరేషన్ ప్రకటించామన్నారు. ఉద్యోగులకు గత భారాస ప్రభుత్వం పెండింగ్ పెట్టిన బకాయిలను క్రమంగా చెల్లిస్తున్నామన్నారు. ఉద్యోగులకు రూ.10 వేల కోట్ల బకాయిలు ఉంటే రూ.8వేల కోట్లు చెల్లించాం. రాష్ట్రంలో ఇళ్లు లేని కుటు-ంబం ఉండకూడదని ప్రభుత్వం ఆలోచిస్తోంది. రూ.5 లక్షలకు తగ్గకుండా ఇందిరమ్మ ఇళ్లకు డబ్బులు ఇవ్వాలని ఆలోచిస్తున్నాం. విద్యావ్యవస్థను గాడిలో పెడుతున్నామని భట్టి విక్రమార్క అన్నారు.

# భారత్‌ను ద్వేషించడమే పాక్ పని

మొదటి పేజీ తరువాయి

వందే భారత్ ఎక్స్‌ప్రెస్, వల్సాద్-దాహోద్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ రైలుకు జెండా ఊపారు. ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారీ కేంద్రాన్ని ప్రారంభించారు. 'దేశాన్ని వికసిత్ భారత్ దిశగా మార్చేందుకు 140 కోట్ల మంది ప్రజలు ఐక్యంగా పనిచేస్తున్నారు. ఈ 11 ఏళ్లలో ఎన్నో నిర్ణయాలు తీసుకున్నాం.దశాబ్దాల నాటి సంకెళ్లను బద్దలు కొట్టి, దేశాన్ని తయారీ కేంద్రంగా మార్చుతున్నాం. కార్లు, ఫోన్లు, బొమ్మలు, ఆయుధాలు ఎగుమతి చేస్తున్నాం. మూడు సంవత్సరాల క్రితం ఈ ప్లాంట్‌కు శంకుస్థాపన చేశాను. దీనిపై ఎన్నో విమర్శలు వినిపించాయి. ఎన్నికల సమయం కాబట్టి ప్లాంట్‌కు పునాది వేశారు కానీ ఏ నిర్మాణాలు చేపట్టరని విమర్శించారు. కానీ ఈ రోజు ఇక్కడ ఎలక్ట్రిక్ లోకోమోటివ్ తయారైంది. అది మనకు కనిపిస్తోందని అన్నారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతం అయిన తర్వాత,ప్రధానమంత్రి మోడీ నేడు తన సొంత రాష్ట్రం గుజరాత్ లో పర్యటిస్తున్నారు. ఆయన రూ.77 వేల కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఐదు నగరాల్లో నాలుగు రోడ్ షోలు, మూడు బహిరంగ సభల్లో ప్రధాని ప్రసంగించ నున్నారు. దీనితో పాటు, 'మేక్ ఇన్ ఇండియా' కింద, దాహోద్‌లో రూ. 21 వేల కోట్లకు పైగా వ్యయంతో ఏర్పాటు చేసిన రైల్వే ఉత్పత్తి యూనిట్‌ను ఆయన ప్రారంభించారు. తన రెండు రోజుల పర్యటనలో మొదటి రోజున, ప్రధాని వడోదర, భుజ్, అహ్మదాబాద్‌లలో రోడ్ షోలు నిర్వహించనున్నారు. సోమనాథ్-అహ్మదాబాద్ వందే భారత్ రైలును ప్రధాని జెండా ఊపి ప్రారంభించారు. ఆపరేషన్ సిందూర్ సైనిక చర్య కాదన్నారు. ఇది మన భారతీయుల సంస్కృతి, భావాల వ్యక్తీకరణ. ఉగ్రవాదాన్ని వ్యాప్తి చేసే వారు మోడీతో పోటీ పడటం ఎంత కష్టమో కలలో కూడా ఊహించి ఉండరు. పిల్లల ముందే తండ్రిని కాల్చి చంపారు. ఈరోజు కూడా ఆ ఫోటోలు చూసినప్పుడు నా రక్తం మరిగిపోతుంది. ఇది 140 కోట్ల మంది భారతీయులకు సవాలు విసిరింది. కాబట్టి మోడీ దేశస్థులు అతనికి ఇచ్చిన పనిని చేశాడు. మోడీ తన త్రివిధ సైన్యాలకు స్వేచ్ఛా హస్తం ఇచ్చారు. మన సైన్యం గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం చూడనిది చేసింది. సరిహద్దు వెంబడి పనిచేస్తున్న తొమ్మిది అతిపెద్ద ఉగ్రవాద స్థావరాలను ధ్వంసం చేసింది. ఏప్రిల్ 22వ తేదీన పాక్ ఆడిన ఆటను మే 6వ తేదీ రాత్రి 22 నిమిషాల్లోనే మేము నాశనం చేసాము. కానీ పాకిస్తాన్ సైన్యం సాహసోపేతంగా వ్యవహరించినప్పుడు, మన సైన్యం పాకిస్తాన్ సైన్యాన్ని ఓడించింది అని మోడీ అన్నారు.అనంతరం రైల్వేమంత్రి అశ్వినీ వైష్ణవ్ మాట్లాడుతూ.. 2022లో ఆధునిక ఎలక్ట్రిక్ ఇంజిన్లను తయారు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. 2023లో ఆ దిశగా పని మొదలైంది. ఇప్పుడు ఆ ఫ్యాక్టరీ సిద్ధమైందని వెల్లడించారు. వేదికవద్దకు చేరుకోవడానికి ముందు మోదీ ర్యాలీలో పాల్గొన్నారు. ప్రజలకు అభివాదం చేశారు. ఆ ర్యాలీలో కర్నల్ సోఫియా ఖరేషీ కుటుంబం పాల్గొంది. వారు మోదీపై పూలు చల్లి ఘనస్వాగతం పలికారు. ఆపరేషన్ సిందూర్ వివరాలను మీడియాకు వివరించడంతో సోఫియా పేరు వార్తల్లో నిలిచిన సంగతి తెలిసిందే.

# కాళేశ్వరంలో ముగింపునకు పుష్కరాలు

చివరిరోజు భారీగా తరలివచ్చిన భక్తులు

**కాళేశ్వరం :** కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాలు ఘనంగా సాగుతున్నాయి. సోమవారంతో పుష్కరాలు ముగియనున్నాయి. దీంతో చివరి రోజైన సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. పవిత్ర త్రివేణి సంగమంలో భక్తులు పుణ్యస్నానాలు ఆచరించారు. అనంతరం కాళేశ్వర ముక్తేశ్వరస్వామిని దర్శించుకుంటున్నారు. ముగింపు వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణలో సరస్వతి నది పుష్కరాలు మే 15న ప్రారంభమైన సంగతి తెలిసిందే. కాళేశ్వరంలో ఆధ్యాత్మికతతో శోభిల్లిన సరస్వతి పుష్కరాలు నేటితో ముగియనున్నాయి. త్రివేణి సంగమం వద్ద పుణ్యస్నానాల కోసం వేలాదిమంది భక్తులు పోటెత్తారు. వేకువజాము నుంచే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, చత్తీస్‌గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు తరలివచ్చారు. భక్తులు త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి నదిమాతకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు. పలువురు దంపతులు కలిసి త్రిగుణాత్మక నదుల సాన్నిధ్యంలో స్నానం చేసి పుణ్యఫలాన్ని అందుకుంటు-న్నారు. తీరం వెంట సైకత లింగాలను ఏర్పాటు చేసి భక్తులు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. అలాగే, పితృదేవతలకు శ్రాద్ధకర్మలతో తీరాన్ని పరిపూర్ణంగా అలాగే పుష్కరాల ముగింపు సందర్భంగా పూజారులు చండీ హోమాన్ని నిర్వహించనున్నారు. చివరి రోజు కావడంతో అధికారులు భారీగా భక్తుల రాకను ఊహించి ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేశారు.

# అందాల పోటీలకు 200 కోట్లు

మొదటి పేజీ తరువాయి

లేదని మండిపడ్డారు. ఈ ఏడాది అన్ని చెరువుల్లో చేపలు వదలాలని.. లేకుంటే కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వదిలేది లేదని హెచ్చరించారు. జనుము జిలుగు విత్తనాలు దొరకడం లేదన్నారు. ఫ్యూచర్ సిటీ కోసం రూ.4 వేల కోట్లు ఖర్చు పెడుతారని, కాంట్రాక్టర్ల కోసం వేల కోట్లు ఖర్చు పెడుతారని, కానీ రైతులకు మాత్రం రైతు భరోసా డబ్బులు ఇవ్వడం లేదంటూ మాజీ మంత్రి హరీష్ రావు తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. కాగా.. సోమవారం జిల్లాలోని నంగునూరు మండలం పాలమాకులలో కొరివి కృష్ణస్వామి, పండగ సాయన్న విగ్రహావిష్కరణ కార్యక్రమంలో మాజీ మంత్రి హరీశ్ రావు, శాసన మండలి వైస్ చైర్మన్ బండ ప్రకాష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండ ప్రకాష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం వచ్చాక ప్రముఖుల విగ్రహాలను పెట్టుకుని గుర్తించుకుంటున్నామని, ప్రముఖుల చరిత్రలు బయటకు వస్తున్నాయన్నారు. ఉమ్మడి రాష్ట్రం ఏర్పడ్డ 1956 తరవాత మొదటి మేయర్ కృష్ణస్వామి అని అన్నారు. పండగ సాయన్న భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. పెద్దోన్ని కొట్టు పేదలకు పెట్టాలనే నినాదంతో ఆయన పని చేశారన్నారు. స్వాతంత్రం వచ్చి 70 ఏండ్లు అయినా పేద ముదిరాజ్‌లకు సంక్షేమ పథకాలు అందడం లేదని వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ముదిరాజ్‌లకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేశారు. హామీలు నెరవేర్చకుంటే యుద్ధానికి కూడా సిద్ధమని బండ ప్రకాష్ హెచ్చరించారు.

# 2నుంచి స్లాట్ బుకింగ్

మొదటి పేజీ తరువాయి

సమస్యలు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పఠాన్ చెరువు, యాదగిరి గుట్ట, గండిపేట, సూర్యాపేట, జడ్చర్ల ,మహబూబ్‌నగర్, వనపర్తి, గద్వాల్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు అదనంగా ఎస్ ఆర్ వోలను నియమించారు. అవినీతికి దూరంగా ప్రజలకు మెరుగైన సేవలందిస్తూ ప్రభుత్వ పేరు ప్రతిష్టలు పెంచేవిధంగా సబ్ రిజిస్ట్రార్‌ల పనితీరు ఉండాలన్నారు.

# పాక్‌కు గూఢచర్యం చేస్తున్న సిఆర్‌పిఎఫ్ ఉద్యోగి

మొదటి పేజీ తరువాయి

ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు. కోర్టు అతనికి జూన్ 6వ తేదీ వరకూ ఎన్ఐఎ (కఒఆ) కస్టడీలో ఉండాలని ఆదేశించింది. మోతీరామ్‌పై వచ్చిన ఆరోపణలు దేశ భద్రతకు పెను ముప్పుగా మారే అవకాశం ఉందని కోర్టు వ్యాఖ్యానించింది. అతను పాకిస్థాన్‌కు ఏ విధమైన రహస్యాలు అందించాడో విచారణలో వెలికి తీయాలని పేర్కొంది. మోతిపై చట్టవ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం సెక్షన్ 15, సెక్షన్ 16, సెక్షన్ 18 కింద కేసులు నమోదు చేశారు.

# సిరిసిల్లలో సీఎం ఫొటో రగడ!

మొదటి పేజీ తరువాయి

స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రయత్నించడం ఉద్రిక్తతలకు దారితీసింది. కాంగ్రెస్ నాయకుల ప్రయత్నాన్ని బీఆర్ఎస్ నాయకులు అడ్డుకోవడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణ తలెత్తింది. రేవంత్ ఫోటో పెట్టకుండా కాంగ్రెస్ నాయకులను అడ్డుకునేందుకు వెళ్లిన బీఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీ ఛార్జీ చేశారు. ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్‌కార్యకర్తలను డీసీఎం వాహనాల్లో పోలీసులు స్టేషన్ కు తరలించారు. పోలీసుల లాఠీ ఛార్జిలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు జిందం చక్రపాణి సహా పలువురికి గాయాలయ్యాయి. వారిని ఆసుపత్రికి తరలించారు. పోలీసుల వైఖరిపై బీఅర్ఎస్ శ్రేణులు మండిపడుతున్నాయి.అధికార పార్టీ వారికి అనుకూలంగా వ్యవహరించి మాపై లాఠీచార్జీ చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ముంబైలో జడివానతో అతలాకుతలం

మొదటి పేజీ తరువాయి

8.30 నుంచి 11.30 గంటల మధ్య కొలాబాలో 105.2 మి.మీ వర్షపాతం నమోదైంది. ఆ తర్వాత శాంటాక్రూజ్ (55 మిల్లీమీటర్లు), బాంద్రా 68.5, జుహు విమానాశ్రయం 63.5, చెంబూర్ 38.5, విక్రోలి 37.5 , మహాలక్ష్మి 33.5, సియోన్ 53.5లో మిల్లీమీటర్ల వర్షాపాతం రికార్డయినట్లు- వాతావరణ శాఖ తెలిపింది. జడివాన కారణంగా ముంబయిలోని అనేక లోతట్టు- ప్రాంతాలతో పాటు రైల్వే ట్రాక్‌లు నీటితో నిండిపోయాయి.దాంతో ఉదయం రోడ్లు, రైలు సర్వీసులకు అంతరాయం కలిగింది. బలమైన ఈదురుగాలులు, ఉరుములు, మెరుపులతో ముంబయిలో కొన్ని గంటల పాటు వర్షాలు కురుస్తాయని హెచ్చరించింది. సెంట్రల్ రైల్వే నెట్‌వర్క్‌లోని మసీదు, బైకుల్లా, దాదర్, మాటుంగా, బద్లాపూర్ రైల్వే స్టేషన్లలో భారీ వర్షాల కారణంగా ట్రాక్‌లు నీట మునిగాయి.



printed, Published and Owned by GUNTOJU VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No : 08, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl), Rangareddy(dist). Telangana. Published at V.M.PUBLICATIONS Plot No : 108, Shiva shankar colony, Kuntloor( vil), Abdulpurmet(mdl),Telangana State. Pin : 501505, Editor : GUNTOJU VISHNU MURTHY, RNI No : APTEL/31957/2009. Cell No : 96765 49223.

## చంద్రమౌళీశ్వరుడికి పుష్పాభిషేకం...





**నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 26 :**
నారాయణఖేడ్ వెంకటాపూర్ చౌరస్తాలో గల శ్రీ భక్త మార్కండేయ ఆలయంలో సోమవారం చంద్రమౌళీశ్వరుడికి ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రత్యేక అభిషేకం, మహహారతి నిర్వహించగా మహిళలు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం భక్తులు చంద్రమౌళీశ్వరుడికి పుష్పార్చన, గీతా పారాయణం లలితా సహస్ర నామావళి కార్యక్రమాలు కొనసాగించారు. కాగా ప్రతి సోమవారం భక్త మార్కండే ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు పద్మశాలి కుల బాంధవుల ఆధ్వర్యంలో, భక్తుల సమక్షంలో వైభవంగా నిర్వహిస్తున్నారు. పూజా కార్యక్రమం అనంతరం గుజ్జేరి పూర్ణచందర్ మధు వాణి దంపతుల ఆధ్వర్యంలో అన్నదాన ప్రసాద కార్యక్రమం చేపట్టారు.

## ఆదివాసీ పంచాయతీలపై కాంగ్రెస్ పార్టీ దృష్టి

### ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ కార్యక్రమంలో గొందిగూడెం పంచాయతీలో ప్రారంభించిన యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్, వైస్ ప్రెసిడెంట్



**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త :**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం గొందిగూడెం పంచాయతీలో ఆదివాసీ పంచాయతీల్లోని గిరిజన ప్రజానీకానికి అందుతున్న మౌలికవసతులపై ఆరా తీసి ఇంకా మెరుగైన సౌకర్యాల కల్పన చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిర్ణయం తీసుకునేది తెలిసింది ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివచరణ్ రెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీకటి కార్తీక్ ఆదేశాల మేరకు పినపాక నియోజకవర్గం ప్రెసిడెంట్ సూరపరెడ్డి తరుణ్ రెడ్డి ఆధ్వర్యంలో గొందిగూడెం పంచాయతీలోని అంగన్వాడి సెంటర్, ప్రైమరీ హెల్త్ సెంటర్, ఎంపీపీఎస్ స్కూల్,గొందిగూడెం ఆదివాసీ పంచాయతీలోని గురుకుల రెసిడెన్షియల్ పాఠశాల సందర్శించి అక్కడ కావాల్సిన మౌలిక సదుపాయాలను కాంగ్రెస్ ప్రభుత్వం పొందుపరిచిన ఆల్ ఇండియా ఆదివాసి కాంగ్రెస్ పత్రంలో లిక్కించి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తున్న పథకాలు క్షేత్రస్థాయిలో అందేలా చేసేందుకు మాజీ ప్రజా ప్రతినిధులతో కలిసి మరియు గ్రామ నాయకులతో,యువజన కాంగ్రెస్ నాయకులు ప్రజలకు తెలియపరుస్తూ ఆల్ ఇండియా ఆదివాసి కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ బుర్కా అశోక్, వైస్ ప్రెసిడెంట్ గొల్లపల్లి నరేష్ కుమార్, నియోజకవర్గ యువజన నాయకులు చాప ప్రవీణ్, గొందిగూడెం మాజీ సర్పంచ్ పాయం భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన అదనపు కలెక్టర్

### ధాన్యమును తూకం వేసిన వెంటనే రైస్ మిల్ కు తరలించాలి

### ధాన్యం తడిసిపోతుందన్న రైతులకు టార్పాలిన్ లను అందించాలి



**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి రాజ్.**
కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యం ను త్వరగా తూకం వేసి రైస్ మిల్లులకు తరలించాలనీ అదనపు కలెక్టర్ ( రెవిన్యూ) వి.విక్టర్ అన్నారు. సోమవారం సదాశివ నగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి గ్రామంలోని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కొనుగోలు కేంద్రాల్లోనీ వరి పంటను వీలయినంత తొందరగా తూకం వేసి ట్యాబ్ ఎంట్రీ చేసి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. అకాల వర్షాల వలన ధాన్యం తడిసి పోతున్నదని, రైతులకు టార్పాలిన్ లను అందించాలని కేంద్రం ఇంచార్జీలను ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి రామ్ మోహన్, రైతులు, కేంద్రం ఇంచార్జీ లు పాల్గొన్నారు.



## సిఎం సహాయనిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేసిన శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి



**నీలగిరి వార్త నారాయణఖేడ్ మే 26 :**
సిఎం సహాయనిధి కింద మంజూరైన చెక్కులను నారాయణఖేడ్ ఎమ్మెల్యే పి. సంజీవ రెడ్డి చేతుల మీదుగా ఆయా గ్రామాలకు చెందిన లబ్ధి దారులకు ఎమ్మెల్యే స్వగృహంలో సోమవారం అందచేశారు సిర్గాపూర్ మండలం : ముభారక్ పూర్ గ్రామనికి చెందిన పండరి గారి సిఎం సహాయనిధి చెక్కు 37 వేయిల రూపాయల,బొక్కస్ గావ్ గ్రామానికి చెందిన బాల్ రెడ్డి గారి సిఎం సహాయనిధి చెక్కు 21 వేయిల రూపాయలు ,అంతర్ గావ్ గ్రామానికి చెందిన రాథోడ్ భూలి బాయి గారి సిఎం సహాయనిధి చెక్కు 17 వేయిల రూపాయలు , గౌడ్ గామా గ్రామానికి చెందిన మేత్రి సంగీత గారి సిఎం సహాయనిధి చెక్కు 24 వేయిల రూపాయలు , నిజాంపేట్ మండల పరిధిలోని : మునిగే పల్లి గ్రామానికి చెందిన పుట్టి నాగవ్వ గారి సిఎం సహాయనిధి చెక్కు 22000 వేయిల రూపాయలు , మునిగే పల్లి గ్రామానికి చెందిన బ్యాడర్గొ భాను గౌడ్ గారి సిఎం సహాయనిధి చెక్కు 18500 రూపాయలు, మనూర్ మండల పరిధి లోని :పూల్ కుర్తి గ్రామనికి చెందిన తెనుగు విమల గారి సిఎం సహాయనిధి చెక్కు 51000 రూపాయల చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే అందచేశారు . ఈ కార్యక్రమంలో రమేష్ చౌహాన్, జ్ఞానేశ్వర్ పాటిల్ ,సొసైటీ డైరెక్టర్, విష్ణువర్ధన్ రెడ్డి,జింకల వెంకటేష్, మిస్కిన్ పాటెల్, జింకల రమేష్, అక్బర్, జైరాజ్, ప్రకాష్, పాల్గొన్నారు.

## ఆదివాసి నాయకులతో కలిసి పివోకి ఫిర్యాదు





**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**
గిరిజనేతర ఆర్.ఎం.పి. పొనగంటి పవన్ కళ్యాణ్ ఆదివాసి మహిళ ను ప్రేమ పేరుతో నమ్మబలికి రహస్యంగా గుళ్లో పెళ్లి చేసుకుని ఒక సంవత్సరం సహజీవనం గడిపి మొఖం సాటేస్తున్న ఆర్.ఎం.పి అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి .. జి ఎస్పీ డిమాండ్.
భద్రాచలం సోమవారం నాడు ఐటీడీఏ దర్బార్ లో పిఓ గారికి బాధిత మహిళ గండిపల్లి సంధ్య ఆదివాసి నాయకులతో కలిసి పివో గారికి ఫిర్యాదు చేయడం జరిగినది .పినపాక మండలం వెంకట్రావు పేట గ్రామానికి చెందిన ఆదివాసి మహిళ అయిన గండి పల్లి సంధ్య డిగ్రీ చదివి నిరుద్యోగిగా ఉంటున్న సమయంలో అదే గ్రామానికి చెందిన గిరిజనేతరుడైన పొ నగంటి పవన్ కళ్యాణ్ అనే వ్యక్తి వచ్చిరాని వైద్యం పేరుతో ఆర్.ఎం.పి ఆదివాసి గ్రామాలలో తిరిగి ఆదివాసిమహిళలను లో బరుచుకొని రహస్యంగా దుమ్ముగూడెం గుడిలో దండలు మార్చుకొని భద్రాచలం కేంద్రంగా ఒక సంవత్సరం సహజీవనం గడిపి. తల్లిదండ్రుల సూచనతో ఆదివాసి మహిళతో మనకి ఎలాంటి ప్రయోజనం లేదు అనే దురుద్దేశంతో వేరే అమ్మాయి మనకి కట్నం ఇచ్చే అమ్మాయితో పెళ్లి చేసుకోవాలని తల్లిదండ్రుల సూచనలతో వేరొక అమ్మాయిని రహస్యంగా కుక్కునూరులోపెళ్లి చేసుకొని ఆదివాసి అమ్మాయిని మానసికంగా వేధించి చిత్ర హింసలు పెట్టి కుటుంబ సభ్యులు మొత్తం ఆదివాసి మహిళలను తీవ్రంగా కొట్టి నీ దిక్కున కాడ చెప్పుకో అని కులం పేరుతో దూషించి ఇంటి నుండి గెట్టి వేయడం జరిగింది .
బాధిత ఆదివాసి మహిళ స్థానిక పోలీస్ స్టేషన్లో ఆశ్రయిస్తే అట్టి మహిళకు బెదిరింపులకు గురి చేస్తున్నారని గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ దొర అన్నారు. షెడ్యూల్ ఏరియాలలో ఆదివాసి మహిళలు అంటే ఒక ఆట బొమ్మల్లాగా చూస్తున్న రాక్షసులను తక్షణమే చట్టపరంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.. బాధిత ఆదివాసి మహిళకు మహిళా సంఘాలు మరియు ఆదివాసి సంఘాలు అండగా నిలవాలని విజ్ఞప్తి చేస్తున్నాము ఈ యొక్క కార్యక్రమంలో ఇర్పా ప్రకాష్ దొర పూనెం. వరప్రసాద్ పటేల్. ఎలగల చంద్రావు దొర, సరెం రవీంద్ర, సరేం శేఖర్ దొర,పూజారి సమ్మయ్య. పిట్టల బతకమ్మ. తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

### ప్రజావాణిలో వచ్చిన 86 పలు శాఖల ఫిర్యాదులు





**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి రాజ్...**
ప్రజావాణిలో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులు పరిశీలించి తదుపరి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రెండుపడక గదుల ఇళ్లు మంజూరు, రైతు భరోసా, ఫించన్లు మంజూరు తదితర అంశాలపై అర్జీలు అందాయి. ఈ రోజు ప్రజావాణి లో (86) అర్జీలు పలు శాఖలకు చెందినవి అందాయని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను పరిశీలించి ఆయా శాఖల అధికారులు సాధ్యా సాధ్యాల మేరకు సత్వర చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా పెండింగులో ఉన్న 409 అర్జీలపై సంబంధిత శాఖల అధికారులు చర్యలు చేపడుతూ దరఖాస్తు దారునికి రాత పూర్వకంగా సమాచారం అందించాలని తెలిపారు.రాజీవ్ యువ వికాసం నకు సంబంధించిన దరఖాస్తులు ఆయా బ్యాంకుల నుండి వెరిఫికేషన్ చేయించాలని, సంబంధిత ఎంపీడీఓలు మానిటరింగ్ చేయాలని తెలిపారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు మార్క్ అవుట్ త్వరగా ఇవ్వాలని, ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసే విధంగా లబ్ధిదారులను ప్రోత్సహించాలని తెలిపారు. ప్రతీ నియోజక వర్గంలో లక్ష్యానికి అనుగుణంగా ఇండ్ల మంజూరు చేపట్టాలని అన్నారు. భూ గర్భ జలాల పెంపునకు ప్రతీ గ్రామంలో ఇంకుడు గుంతలు, ఫామ్ పాండ్స్ లను ఉపాధి హామీ పథకం క్రింద చేపట్టాలని తెలిపారు. ఈ ప్రజావాణిలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి.విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ చందర్ ,పలు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగ నియామక పత్రం



**భద్రాచలం టౌన్ నీలగిరి వార్త**
భద్రాచలం కార్యాలయంలో 30 సంవత్సరాలుగా కార్యాలయం సహాయకుడిగా పనిచేసి 2023లో అనారోగ్యంతో మరణించిన ఉ ఈ కే లక్ష్మయ్య కుమారునకు కారుణ్య నియామకం కింద కార్యాలయం సహాయకుడు పోస్టులో ఉద్యోగ నియామక పత్రం అందించడం జరిగిందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. సోమవారం నాడు తన చాంబర్లో ఉ ఈ కే లక్ష్మయ్య భార్య లక్ష్మి సమక్షంలో తన కుమారుడు గణేష్ కు గిరిజన సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి శరత్ అనుమతి ప్రకారము కార్యాలయం సహాయకుడుగా ఐటీడీఏ కార్యాలయంలో పనిచేయడానికి కారుణ్య నియామకం కింద ఉద్యోగ నియామక పత్రం అందించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, ఐటీడీఏ పరిపాలన అధికారి సున్నం రాంబాబు, ఐటీడీఏ మేనేజర్ ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల పై లాఠీ చార్జ్ హేయమైన చర్య...

### కాంగ్రెస్ నాయకులు గిచ్చి కయ్యం పెట్టుకుంటున్నారు

### కరీంనగర్ మాజీ పార్లమెంట్ సభ్యుడు బోయినపల్లి వినోద్ కుమార్



**నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి**
రాజన్న సిరిసిల్ల జిల్లాలో సోమవారం కేటీఆర్ క్యాంప్ కార్యాలయంలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో పెట్టాలని బిఆర్ఎస్ కాంగ్రెస్ నాయకుల మధ్య జరిగిన తోపులాటలో బిఆర్ఎస్ కార్యకర్తలపై పోలీసులు లాఠీచార్జి చేయడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. కాంగ్రెస్ నాయకులు గిచ్చి కయ్యం పెట్టుకుంటున్నారని, సిరిసిల్లలో ఉన్న కేటీఆర్ క్యాంప్ ఆఫీస్ ఎమ్మెల్యే కార్యాలయం కాదని,అది కేవలం ఎమ్మెల్యే కోసం నిర్మించుకున్న గృహమేనని అన్నారు. శాసనసభ్యులు నిర్మించుకున్న ఇంటిలో సీఎం రేవంత్ రెడ్డి ఫోటో ఎలా పెడతారని ప్రశ్నించారు. టిఆర్ఎస్ నాయకులపై పోలీసులు లాఠీచార్జ్ చేయడం హేయమైన చర్య అని ఆయన పేర్కొన్నారు.

## కరెంటు మంచినీటి సౌకర్యం కోసం సిపిఎం ధర్నా

### సి పి యం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్



**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతి నిధి రాజ్..**
కామారెడ్డి జిల్లాలోని బిక్నూరు మండలం జంగంపల్లి గ్రామంలో 2008లో గత కాంగ్రెస్ హాయంలో ఇచ్చిన ఇండ్ల స్థలాల్లో మూడు సంవత్సరాలుగా నివాసముంటున్న పేద ప్రజలకు కరెంటు మంచినీటి సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా అనంతరం కలెక్టర్‌కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ ధర్నాకు ముఖ్యఅతిథిగా హాజరైనటువంటి సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ కాంగ్రెస్ సహాయమును మహమ్మద్ షబ్బీర్ ఆలీ గారు మినిస్టర్ ఉన్నపుడు ఇచ్చినటువంటి ఇండ్ల పట్టాలు ఇళ్ల స్థలాలను అదే ప్రస్తుతం ప్రభుత్వ సలహాదారులు ఉన్నటువంటి మహమ్మద్ షబ్బీర్ అలీ గారి శిష్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారులతో పాటు పేద ప్రజలను అదిరింపులకు బెదిరింపులకు పాల్పడుతూ మంచినీళ్లు కరెంటు సౌకర్యాలు రాకుంటా అడ్డుకుంటున్నారని విమర్శించారు . ఈ రాష్ట్ర అత్యున్నత న్యాయ స్థానం అయినటువంటి హైకోర్టు ఉత్తర్వులను కూడా ఖాతరు చేయకుండా కింది స్థాయి అధికారులను కాంగ్రెస్ పార్టీ నాయకులే చెప్పింది చేయాలని అదిరింపులకు బెదిరింపులకు పాల్పడుతున్నారని ఇప్పటికే కాంగ్రెస్ ఇచ్చిన ఆర్ గ్యారంటీలు అమలు కాకుండా కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో పూర్తి వ్యతిరేకతను పెంచుకుందని తమ తీరును మార్చుకోకపోతే జంగంపల్లి భూ పోరాట సభ్యులకు మద్దతుగా కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జిల్లావ్యాప్తంగా ఉద్యమాలు నిర్మిస్తామని ఆయన హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొత్త నరసింహులు నాయకులు పేరం నర్సవ్వ

## శిక్షణ తరగతులను ప్రారంభించిన కలెక్టర్

### మొదటి విడత 131 మందికి శిక్షణ

### రెండు నెలల పాటు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది

### శిక్షణ తర్వాత విధుల్లోకి తీసుకుంటారు

**నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి రాజ్...**
లైసెన్సు సర్వేయర్స్ శిక్షణలో ప్రతీ అంశాన్ని క్షుణ్ణంగా నేర్చుకోవాలని, శిక్షణ అనంతరం ప్రభుత్వ పరంగా విధులు నిర్వహించవలసి ఉంటుందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో రెండు నెలల పాటు శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, లైసెన్సు సర్వేయర్లకు రెండు నెలల పాటు ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్న శిక్షణలో ప్రతీ అంశాన్ని శిక్షకుల నుండి తెలుసుకోవాలని, శిక్షణ తరువాత ప్రభుత్వ పరంగా విధులు బాధ్యతతో నిర్వహించవలసి ఉంటుందని తెలిపారు. మొదటి విడతలో 131 మందికి శిక్షణ ఇస్తున్నామని, ప్రతీ రోజు ఉదయం పూట తరగతి గదిలో థియరీ, మధ్యాహ్నం పూట ప్రాక్టికల్ నేర్చుకోవలసి ఉంటుందని తెలిపారు. భూ భారతి కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్న పట్టాదారుని యొక్క భూములకు సంబంధించిన కొలతలు, మ్యాప్‌లు ప్రభుత్వ పరంగా తీసుకోవలసి ఉంటుందని తెలిపారు. శిక్షణ అనంతరం పరీక్షను నిర్వహిస్తారని తెలిపారు. శిక్షకులు అన్ని అంశాలను బోధించాలని తెలిపారు. అంతకు ముందు అదనపు కలెక్టర్ (రెవిన్యూ) వి.విక్టర్ మాట్లాడుతూ, నిజాం కాలంలో భూముల కొలతలు కోలవడం జరిగాయని, మళ్ళీ 1989-90 సంవత్సరంలో భూముల హక్కులను అప్ డేట్ చేయడం జరిగిందన్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించడానికి ప్రభుత్వం లైసెన్స్ సర్వేయర్ లను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. శిక్షణ పొందిన తర్వాత ప్రభుత్వ పరంగా బాధ్యతతో విధులు నిర్వర్తించవలసి ఉంటుందని తెలిపారు. దీని వలన రైతులకు మేలు జరుగుతుందని వివరించారు. అనంతరం శిక్షణ మెటీరియల్ శిక్షణ సర్వేయర్ లకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భూ కొలతల సహాయ సంచాలకులు శ్రీనివాస్, డిప్యూటీ సర్వేయర్స్, తదితరులు పాల్గొన్నారు.





# కాంగ్రెస్ కార్యకర్తలు దాడిని ఖండించిన బిఆర్ఎస్ పార్లమెంట్రీ పార్టీ డిప్యూటీ లీడర్ రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.



సిరిసిల్ల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంపై కాంగ్రెస్ కార్యకర్తలు దాడి చేయడాన్ని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తీవ్రంగా ఖండించారు. ప్రజలకిచ్చిన హామీలను అమలు చేయలేక కాంగ్రెస్ పాలకులు ఈవిధమైన దాడులను ప్రోత్సహిస్తూ"డైవర్షన్ పాలిటిక్స్" పాల్పడుతూ ప్రజా స్వామ్య విలువలను పాతరేస్తున్నారని ఒక ప్రకటనలో ఆయన పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యుడి అధికారిక క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ గుండాలను అడ్డుకున్న బీఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అత్యుత్సాహం కనబర్చి లాఠీలతో చితకబాదడం శోచనీయమని ఎంపీ రవిచంద్ర అన్నారు.క్యాంపు కార్యాలయంపై దాడికి దిగిన కాంగ్రెస్ కార్యకర్తలపై కేసులు నమోదు చేసి జైలుకు పంపాలని, గాయపడిన వారికి మెరుగైన చికిత్స అందించాలని ఎంపీ వద్దిరాజు పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.

# మహనీయుల ఆశయాలను ముందుకు తీసుకెళ్తాం

## ఎం సి పి ఐ పొలిట్ బ్యూరో సభ్యులు మద్దిరెడ్డి వెంకటరెడ్డి



వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఎంసిపిఐ తెలంగాణ రాష్ట్ర ప్రథమ మహాసభలు 2005 సంవత్సరం మే నెల 26 27 మరియు 28 తేదీల్లో జరుగుతున్న సందర్భంగా సోమవారం ఉదయం వరంగల్ పట్టణంలోని సాయి కన్వెన్షన్ హాల్ లో ఎంసిపిఐ పొలిటి బ్యూరో సభ్యులు మద్రెడ్డి వెంకట్ రెడ్డి జెండా ఆవిష్కరణతో ప్రారంభమైంది .జెండా ఆవిష్కరణ అనంతరం అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ నినాదాలు చేశారు అమరవీరులకు ఆశయాలు అమరవీరుల ఆశయాలు సాధిస్తాం కామ్రేడ్ మాద్ది కాయల ఓంకార్ అమరహే భీంరెడ్డి నరసింహారెడ్డి కి జోహార్లు కామ్రేడ్ పోగుల ఆగయ్య అమరహే పొలం గోపాల్ రెడ్డి అమరహే తో పాటు వరంగల్ జిల్లా ఉద్యమాల్లో అశువులు బాసిన వీరమరణం చెందిన అందరికీ పేరుపేరునా జోహార్లు అర్పించడం జరిగింది. అనంతరం జెండా ఆవిష్కరించిన కామ్రేడ్ వెంకటరెడ్డి మాట్లాడుతూ విప్లవాలకు పురిటి గడ్డ అయిన వరంగల్ నగరంలో మన పార్టీ ఎంసిపిఐ ప్రథమ మహాసభలలు జరపడం చాలా సంతోషం అన్నారు. ప్రస్తుతం దేశంలో ప్రజలను మత ప్రతి పాదికపైన విభజిస్తూ మతకల్లోలు సృష్టిస్తూ ప్రజల పైన భారాలు మోపుతూ ఆదాని, అంబానీ లాంటి కార్పొరేట్లకు దేశ సంపదను దోచే పెడుతున్న కేంద్రంలోని నరేంద్ర మోడీ అమీషా నేతృత్వం లోనే బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని వివరించి చెప్పారు నిత్యవసర వస్తువుల ధరల పెరుగుదల నిరుద్యోగ పెరుగుదల మహిళలకు భద్రత లేకుండా పోవడం ప్రభుత్వం ఆస్తులను కారు చౌకగా అమ్ముకుంటున్న తీరు విద్య వైద్యం సాధారణ ప్రజలకు అందుబాటులో లేని స్థితిని రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నా తీరును ఉదాహరణగా వివరించడం జరిగింది. కామ్రేడ్ సంపత్ బృందం అలపించిన అమరవీరుల పాటలు స్ఫూర్తినిచ్చే పాటలు ప్రతినిధులను ప్రత్యేకంగా ఆకర్షించాయి.అనంతరం ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన అమరవీరుల స్తూపంపై ఒక్కొక్కరు పూవులు జల్లు నిత్యం వీరులకు శ్రద్ధాంజలి ఘటిస్తూ అమరజీవి కామ్రేడ్ పోగుల ఆగయ్య నామకరణతో ఏర్పాటుచేసిన ప్రతినిధుల హాలులోకి వెళ్లడం జరిగింది.మహాసభల ప్రారంభం ప్రతినిధులందరూ సమావేశం హాలు లోకి ప్రవేశించిన తరం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ లింగపల్లి శ్రీనివాస్ రెడ్డి ప్రతినిధుల ఆహ్వాన పలికే మహాసభల యొక్క ప్రాధాన్యత విశిష్టతను వివరించి వివిధ కమిటీలలో గల సభ్యుల పేర్లను సభలో ప్రకటించి రచిత నిధుల ఆమోదం తీసుకోవడం అనంతరం వారందరిని వేదిక మీదకు ఆహ్వానించడం జరిగింది. ఎంసిపిఐ రాష్ట్ర మహాసభలో కామ్రేడ్ వెంకట్ రెడ్డి ప్రారంభోత్సవం చేస్తూ మధ్య భారత దేశంలో ఆపరేషన్ ఖాగార్ పేరుతో కేంద్రంలోని మోడీ చాలా ప్రభుత్వం అంతర్జాతీయ న్యాయ సూత్రాలను తీసి రాజీని విచ్చలవిడిగా మరణ హోమం సృష్టిస్తున్నది మావోయిస్టుల మృతి భారత పేరుతో కేంద్ర రక్షణ బలగాలను పెద్ద



ఎత్తున పడవలలో వ్యవహరించి ఆ పార్టీ అఖిలభారత ప్రధాన కార్యదర్శి వంకాల కేశవరావుతో పాటు అనేకమందిని పాశవీ కారంగా హత్య చేయడమే గాక చివరికి వారి శవాలను కూడా కుటుంబ సభ్యులకు అప్పజెప్పకపోవడం దుర్మార్గమని దుయ్య బడ్డారు ప్రజలు వీరి యొక్క ప్రవృత్తినే అర్థం చేసుకోవాలని ఈ దుర్మార్గాలకు వ్యతిరేకంగా ఉద్యమించాలని విజ్ఞప్తి చేశారు. ఏప్రిల్ 22వ తేదీన జమ్ము కాశ్మీర్లో పహల్వాన్ లో అమాయక టూరిస్టులపై జరిగిన హత్యాకాండను ఖండిస్తూ వారికి శ్రద్ధాంజలి సూటించారు దుర్మార్గమైన విషయం ఏమిటంటే అత్యంత సున్నితమైన ప్రాంతం నిత్యం నీక నీడలో ఉండే జమ్మూ కాశ్మీర్లో 26 మంది అమాయకుల ప్రాణాలు గాలిలో కలిసిపోవడం పాలకుల వైఫల్యమని ఎత్తిచూపుతున్నది అంతేగాక ఈనాటి వరకు బాధ్యులను గుర్తించక పోవటం ఒకవైపు ఉండగా దీనిని ఆసరా చేసుకుని దేశంలో మాత ఉద్దీకథలను సృష్టించడం అత్యంత దారుణమైన విషయం కేంద్ర ప్రభుత్వం వైఫల్యాన్ని మరుగుపరచటమే అని అన్నారు.ఈ మహాసభలో కేంద్రకం సభ్యులు నార్ల చంద్రశేఖర్ సంగతి సాంబయ్య బాసకర్ల బాబు రాష్ట్ర నాయకులు పానుగంటి నరసయ్య మాదం తిరుపతి తాటికొండ రవి జిల్లా నాయకులు భాష్పాక రమేష్ నరసయ్యలతోపాటు వివిధ జిల్లాల 230 ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ పథకం కింద లబ్ధిదారులకు ఇండ్ల పత్రాల పంపిణీ



రాజంపేట మే 26 (నీలగిరి వార్త)

రాజంపేట మండల కేంద్రంలోని దళితవాడలో సోమవారం ఇందిరమ్మ పథకం కింద మంజూరైన ఇండ్ల పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు జుకంటి సుధాకర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు బెస్త చంద్రన్, మాజీ వార్డు సభ్యుడు ఇమ్రాన్ అలీ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు బోయిని రమేష్, దొబ్బల దుర్గం, ఎస్సీ సెల్ గ్రామ అధ్యక్షుడు దొబ్బల ప్రవీణ్, గ్యార బాలయ్య, కొలుపుల బాలరాజ్, రామిగల గంగయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాట్లాడిన నాయకులు మాట్లాడుతూ, పేద ప్రజలకు మౌలిక సదుపాయాలతో కూడిన సొంత నివాసాలను అందించడమే ఈ పథకం ముఖ్య ఉద్దేశమని తెలిపారు. మరింత మంది అర్హులైన పేదలు ఈ పథకం ద్వారా లబ్ధి పొందేందుకు కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని పేర్కొన్నారు.

# వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

**రాష్ట ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు.**

**ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అభివృద్ధి పనుల పురోగతిపై కలెక్టర్లు, ఉన్నతాధికారులతో సమీక్ష.**

**ఆసుపత్రి నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన సీఎస్, ఆర్ అండ్ బీ స్పెషల్ సి ఎస్**





వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రజలకు అత్యాధునిక వైద్య సేవలను అందించేందుకు నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణాభివృద్ధి పనులను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు అన్నారు. సోమవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణారావు,ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ తో కలసీ కలెక్టర్లు, ఉన్నతాధికారులతో ఆస్పత్రి ప్రాంగణంలోని సమావేశపు హాలులో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పురోగతిపై సంబంధిత శాఖల అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులతో సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు మాట్లాడుతూ ఉత్తర తెలంగాణ ప్రజల వైద్య అవసరాల కోసం నిర్మిస్తున్న వరంగల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ను వేగవంతంగా పూర్తిచేసి అందుబాటులోకి తేవాలని అన్నారు. దేశంలోనే అత్యదిక నిధులతో మెరుగైన వైద్య సేవలు, ఆధునిక సదుపాయాలతో నిర్మిస్తున్న ప్రభుత్వ ఆసుపత్రి పనులను నిర్దేశిత గడువు నాటికి పూర్తి చేయాలన్నారు.

ఉత్తర తెలంగాణకు తలమానికంగా జిల్లాల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయించాలనే సంకల్పం తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని పేర్కొన్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల్లో మరింత వేగం పెంచాలన్నారు. వరంగల్‌లో నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఐకానిక్ హాస్పిటల్ అని పేర్కొన్నారు. అనంతరం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, ఆర్ అండ్ బి ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్‌తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఆసుపత్రి భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు పూర్తయిన పనుల గురించి అధికారులు సీఎస్‌కు వివరించారు. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించి మ్యాప్‌లను పరిశీలించారు. ఇప్పటివరకు పూర్తి చేసిన పనులను అధికారులు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు వివరించారు. అంతకుముందు హైదరాబాద్ నుండి వరంగల్ ఎన్ఐటి అతిథి గృహానికి చేరుకున్న రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన రామకృష్ణారావుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రాంరెడ్డి, వరంగల్, హనుమకొండ, జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద,ప్రావీణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే పూల మొక్కలను అందించి స్వాగతం పలికారు.ఈ సమీక్షలో వరంగల్, హన్మకొండ జిల్లాల కలెక్టర్లు డాక్టర్ సత్య శారద, ప్రావీణ్య, డైరెక్టర్ ఆఫ్ మెడిక ల్ హెల్త్ నరేంద్ర కుమార్, ఆర్ అండ్ బి చీఫ్ ఇంజనీర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్ ఈ నాగేంద్ర, ఎల్ అండ్ టి ఏరియా మేనేజర్ సెంకట్ రెడ్డి, కె ఎం సి ప్రిన్సిపాల్ రాంకుమార్ రెడ్డి, ఎం జి ఎం సూపరింటెండెంట్ కిషోర్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన కుమారుని తండ్రికి అందజేసిన ఎస్ఐ

## ఎసఐకి ధన్యవాదాలు తెలిపిన కృష్ణమూర్తి చారి..

నీలగిరి వార్త ఉమ్మడి జిల్లా ప్రతినిధి రాజ్....




కామారెడ్డి పట్టణ కేంద్రంలో ఆదివారం రోజున బిల్లాల వారి విశ్వేశ్వర చారి తండ్రి కృష్ణమూర్తి వయసు 12 సంవత్సరాలు నివాసం రాజు స్వగృహకల్ప డ్రైవర్ కాలనీ ఇతను ఉదయం ఏడు గంటలకు ఇంటిలో నుండి బయటకు వెళ్ళినాడు. సాయంత్రం వరకు రాకపోవడంతో కుటుంబ సభ్యులు దేవునిపల్లి పోలీస్ స్టేషన్లో మరియు కామారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు అనంతరం సిఐ గారి ఆదేశాల మేరకు ఎస్ ఐ తన పోలీస్ బృందాలను బాబు ఆచూకీ తెలుసుకొని తీసుకు రావాలని బృందాలను విడివిడిగా పంపించారు. స్థానికుల సహాయంతో బాలుడు బిల్లాన విశ్వేశ్వర ఆచారిని దేవునిపల్లి పోలీస్ స్టేషన్ కు తీసుకువచ్చారు అనంతరం వారి తండ్రి అయిన కృష్ణమూర్తికి దేవునిపల్లి ఎస్ ఐ అందజేశారు. అనంతరం కృష్ణమూర్తి కామారెడ్డి సిఐ మరియు దేవునిపల్లి ఎస్ ఐ కి కృతజ్ఞతలు తెలిపారు.

# కళ్యాణ మండపాలకు రేకుల షెడ్‌ల నిర్మాణం

## జై భవాని రూపింగ్ ఇండస్ట్రీస్ ప్రారంభం ఎమ్మెల్యే





రాజంపేట మే 26 (నీలగిరి వార్త)

కామారెడ్డి నియోజకవర్గంలోని రాజంపేట మండలం తలమడ్ల గ్రామంలో జై భవాని రూపింగ్ ఇండస్ట్రీస్ ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి, బిజెపి మండల అధ్యక్షుడు సంపత్ రెడ్డి, ఇండస్ట్రీ ఓనర్ ఏవీఎస్ రాజు, స్థానిక నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్థులు పాల్గొన్నారు. గత ఎన్నికల్లో కుల సంఘాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేందుకు ఈ పరిశ్రమ ఏర్పాటు చేయబడింది. కళ్యాణ మండపాలకు రేకుల షెడ్‌లనిర్మాణంకోసం ఈ ఇండస్ట్రీకీలకపాత్ర పోషించనుంది.ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి మాట్లాడుతూ, “స్థానిక అవసరాలను తీర్చడంతో పాటు, కుల సంఘాలకు ఇచ్చిన హామీలను త్వరగా నెరవేర్చేందుకు ఈ పరిశ్రమ ఉపయోగపడుతుంది,” అని అన్నారు. ఈ పరిశ్రమ ప్రారంభం స్థానికంగా ఉపాధి అవకాశాలను పెంచడమే కాక, కామారెడ్డి నియోజకవర్గంలో కళ్యాణ మండపాల నిర్మాణాన్ని వేగవంతం చేస్తుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ట్యాంక్ శుభ్రత సమయంలో విద్యుత్ షాక్‌తో అటెండర్ మృతి



రాజంపేట (భిక్కనూరు) మే 26 (నీలగిరి వార్త)

భిక్కనూరు మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో సోమవారం దురదృష్టకర ఘటన చోటుచేసుకుంది. వాటర్ ట్యాంక్ శుభ్రం చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురై అటెండర్ దోమకొండ లింగం (38) మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం, లింగం మరియు మరో అటెండర్ ఆరోజ్ కుమార్ ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పాఠశాలలో పనిచేస్తున్నారు. సోమవారం వీరిద్దరూ వసతి గృహంలోని వాటర్ ట్యాంక్ శుభ్రం చేస్తుండగా, ట్యాంక్ పైన ఉన్న విద్యుత్ వైర్లు లింగానికి తగిలాయి. ఈ ఘటనలో లింగం అక్కడికక్కడే మృతి చెందగా, ఆరోజ్ కుమార్‌కు గాయాలయ్యాయి. గాయపడిన ఆరోజ్ కుమార్‌ను వెంటనే చికిత్స కోసం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై భిక్కనూరు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించారు. విద్యుత్ వైర్ల భద్రతా ప్రమాణాలు, పని సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోలీసులు విచారణ జరుపుతున్నారు. ఈ ఘటన స్థానికుల్లో ఆందోళన కలిగించింది. పాఠశాలలో భద్రతా చర్యలపై సమీక్ష జరపాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఈ దుర్ఘటన ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సరైన భద్రతా సౌకర్యాలు, శిక్షణ అవసరమని తెలియజేస్తోంది. అధికారులు ఈ ఘటనను సీరియస్‌గా పరిగణించి, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రాజంపేట శ్రీ వెంకటేశ్వర ఆలయ భూముల కౌలు వేలం




రాజంపేట మే 26 (నీలగిరి వార్త)

రాజంపేట మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఆలయానికి చెందిన భూముల వార్షిక కౌలు వేలం పాటను ఆలయ ప్రాంగణంలో గ్రామస్తులు నిర్వహించారు. ఈ వేలం పాటలో గ్రామానికి చెందిన 11మంది రైతులు పాల్గొన్నారు. చివరకు గ్రామానికి చెందిన రైతు ఆముదాల సాయి కుమార్ రూ.1,43,000కు భూమిని సంవత్సర కాలానికి కౌలు తీసుకున్నారు. ఈ భూముల కౌలు వ్యవధి రెండు సంవత్సరాలు ఉండాలని గ్రామస్తులందరూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనా కామారెడ్డి జిల్లా క్రీడాకారులు



కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

వచ్చే నెల జూన్ 1న జిమా□నా గ్రాండ్స్, హైదరబాద్ లో జరుగబోయే సబ్–జూనియర్స్ (4,8.10, 12 సంగాల) రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనా జిల్లా క్రీడాకారులు ఎంపికైనట్లు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వచ్చిన అసోసియేషన్ అధ్యక్షులు ఎం జైపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం కామారెడ్డి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ స్టేడియం లో ఉదయం 8:00 గంటలకు జిల్లాస్థాయి సబ్ - జూనియర్స్ సెలక్షన్స్ నిర్వాహించటం జరిగిందన్నారు. దాదాపు 110 మంది పై చిలుకూ క్రీడకారులు పాల్గోని మంచి ప్రతిభ చూపి, జిల్లా స్థాయిత మొదటి, ద్వితీయ, తృతీయ, బహుమతులు గెలిచి, రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులకు మెడల్స్ 4 సర్టిఫికెట్స్ ను అందజేయడం జరిగింది అన్నారు. ఈ పోటీలకు ఎంపికైన విద్యార్థులు శ్రీహన్, టి. శ్రీయాస్, కె. సాయి సిద్ధార్థ్, ఆర్, శ్రద్ధ, ఎ. సాయి శ్రేష్ట, సి, కార్తికేయా, ఏం, సుశాంక్, కె, కార్తికేయా, వి, మంజులా, బి, పి, వరుణ్, నిశిగ్నా, ఎం, శరణ్య బి, స్నితిక, బి, సిద్ధు, పి, .నిర్విల్, బి, చైతన్య, ఎం, విహకరెడ్డి, ఎం, భార్గవ్ రెడ్డి, డి, సాత్విక, పి, పోచవ్వ, బి, స్నేహిత, డి. గీతమ్, బి. రితిక, యం. సాయి ప్రియ తదితరులు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.కె. కళాశాల డీన్ నవీన్ కుమార్, డాక్టర్ కె.పి. అనిల్ కుమార్, అసోసియేషన్ ప్రతినిధులు, ఎం. నరేష్ రెడ్డి. ఆర్. శ్రీనివాస్, ఎన్. మధుసూధన్ రెడ్డి, శివ గౌడ్, ఈ ఎం, నరేష్ రెడ్డి. ఆర్ శ్రీనివాస్, ఎన్ మధుసూదన్ రెడ్డి, శివ గౌడ్, డి, నరేష్, ఏ మల్లేష్, జి. నవీన్, సురేష్, ఎన్. సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# చందుర్తిలో మహిళ దారుణ హత్య భూ వివాదాలే కారణం

నీలాగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని వేములవాడ కోరుట్ల మెయిన్ రోడ్ పై బొల్లు రాజవ్వ (50) అనే మహిళ దారుణ హత్య భూ వివాదాలే కారణమని స్థానికుల అనుమానం దర్యాప్తు చేస్తున్న పోలీసులు. పోలీస్ స్టేషన్లో కత్తితో లొంగిపోయిన నిందితుడు బొల్లు మనోజ్ జరిగిన హత్యపై సిఐ మరియు ఎస్సై సంఘటనపై పూర్తి దర్యాప్తు నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.